# 3

# చేతుల కుర్చీ

"ఆడా!" అని ఆశ్చర్యపోయా డొకడు.

"అవును, ఆడే" అన్నాడు ఇంకొకడు.

"ఆడాడే" అన్నారు మరో ఇద్దరు.

అప్పుడే ఊరుకు తూర్పున చెరువుగట్టున తాతలనాటి రావిచెట్టు కింద ఆగిన కారులోంచి దిగిన, పదవీ తేజస్సుతో కలకలలాడుతూన్న ఓ భారీమనిషిని చూసి వ్యాఖ్యానించుకుంటున్నారు. అక్కడ చేరిన గుంపులో ఒకాయన "చేర్మే నాడు" అన్నాడు. అంతవరకూ చూడని వాళ్ళు తెల్లటిదుస్తులతో ఆకర్షిస్తూన్న ఆయన్ను చూసి చాలాకాలానికి చూడగలిగిన వింత ఆనందంతో, గౌరవంతో, నమ్రతతో ఆయనను గురించి తలోమాటా చెప్పుకుంటున్నారు.

"మనిషి బావున్నాడులే" అని ఎత్తయిన బలమైన చేర్మేన్ విగ్రహాన్ని మెచ్చుకున్నాడు మరొకడు.

ఆయన దిగిన కారులోంచే మరికొందరు తెల్లదుస్తుల ఇన్షర్ట్ రాయళ్ళు దిగారు. పంచాయతీ ప్రెసిడెంటూ, గ్రామస్థులయిన కొందరు పలుకుబడి రాయళ్ళూ, వాళ్ళను ఆశ్రయించుకున్న మరికొందరు సేవకులూ ఆ కారు రాకకోసం ఉదయంనుంచీ నిరీక్షించి చివరికి ఒంటి గంటకు ఆ కారు వచ్చినందుకు సంతోషపడిపోతున్నారు.

చేర్మెన్తో ఇంకెవరో పెద్దబాబులు ఉన్నారు. వాళ్ళెవరో గ్రామస్థులకు తెలీదు. కలకటేరయి ఉంటాడన్నా డొకాయన. మరో

ఆయన'ఛ, కలకటే రేంటి' అంటే,తాసీల్దారయి ఉంటాడన్నాడుఒకా యన. "తాసీల్దారు కా డాడు. తాసీల్దారయితే తెల్దా? నుదురు మీద బొల్లి ఆడికి. కిందటిసారి ఆ'రై'తో వచ్చాడు కదా?" అని మరొ కాయన వాదన. మిగిలినవా శ్శెవరో తెలీకుండా ఉంది. ఒక్కొక్క రొక్కొక్కరకంగా ఊహించుకుంటున్నారు.

ఆ ఊళ్ళో సింగిల్ టీచర్‌గా ఉంటూన్న ప్రకాశం చెప్పాడు. ఆ నుదుటిమీద బొల్లి ఆయన బదిలీ అయిపోయి ఈ సూదిముక్కు వాడు వారం పది దినాలక్రితమే వచ్చాడనీ, ఆ తెల్లదుస్తుల వాళ్ళలో ఒకడు బీడీవో అనీ, ఇంకొకడు సమితి సర్పంచ్ అనీనూ.

వాళ్ళవెంట ఒక చిన్నగుంపు తయారయింది. మొదట తెల్లని దుస్తులవాళ్ళు, వాళ్ళ వెనక మాసిన రంగురంగు దుస్తులతో కొందరు, మొలవరకూ తప్పించి ఒంటిమీద గుడ్డలు లేనివాళ్ళు కొందరు, తలకు ఎండ తగలకుండా పాగాలు చుట్టుకుని మరికొందరూ మూకగా వెళ తూన్నారు. చిన్నపిల్లలు ఏమిటో ఏమిటో అన్న ఉత్సాహంతోనూ, పెద్దలు ఇంత పెద్ద ప్రమాదంనుండి రక్షించటానికి అధికారులు ఎలాంటి దారి చూపిస్తారోనన్న ఆశతోనూ ఆ బాబుల వెంట వెళ తున్నారు.

వెయ్యి గడపపైగా ఉన్న ఆ చిన్న ఊరు నిన్ననే పెద్ద అగ్ని ప్రమాదానికి గురిఅయింది. సగం ఇళ్ళు మసి అయిపోయాయి. ఆ వీధుల్లో ఇళ్ళు, మధ్య మధ్య కాలిపోయి నల్లబడిన గోడలతో, కింద పరుచుకున్న బూడిదతో, బోసిగా సగం కాలి ఫైరింజన్ల సహాయంతో ఆరిన దూలాలతో, నల్లగా మాడిపోయిన ఎముకల గూడుల్లాంటి చెట్లతో చూసేవాళ్ళకు భయంకరంగా ఉన్నాయి.

రామ్మూర్తి ఈ వెళ్ళుతూన్న మూకకు కొంచెం దూరంలో ఉన్నాడు. వాళ్ళ వెంబడే వెళ్ళ బుద్ధిపుట్టలేదు. ఆ దృశ్యం చూస్తూంటే గుండె బరువెక్కిపోతూంది. ఆ వెళుతూన్న మూకను చూస్తున్నాడు. ఆ గుంపులోని తలల మధ్యనుంచి కుర్చీకాళ్ళు పైకి వెల్లకిలాపెట్టి మోసుకు వెళుతూన్న కుర్చీ కనపడింది. బహూశా ఎక్కడన్నా చేర్ మేన్‌గారు కూచుంటారేమో! ఆ కుర్చీ మొండిగోడల మధ్య పోయిన

ఆస్తులను తలుచుకుని ఏడుస్తున్న, మంటలపాలయిన బతుకు చూసు కుని కుంగిపోతున్న వాళ్ళందరికీ కనిపిస్తూంది. పొలంలో దిష్టిబొమ్మ ఎలాగయితే ఆకర్షిస్తుందో ఆ రకంగా ఈ కుర్చీ ఆ జనంలోని జిల్లా పరిషత్ చేర్‌మేన్‌నూ, రెవెన్యూ అధికారి అయిన తహసీల్దారునూ ఓ పక్కకు తుడిచేసి అందరినీ ఆకట్టుకొంటూంది.

జ్యేష్ఠమాసం. చెరువులలోని నీళ్ళు ఆవిర్లు కక్కుతున్నాయి. ప్రకృతి జ్వాలల నాలుకలు విసురుతూంది. దానికితోడు ఈ ఘోరం జరిగింది. దానితో అక్కడి మనుష్యులు మాడిపోయిన ఆశతో కాంతి హీనంగా ఉన్నారు.

కాలిపోయిన ఆ ఇళ్ళలో ఇంటికి ఒకరిద్దరికి తక్కువలేకుండా బూడిదమోస్తూనో, పోయిన వస్తువులను వెతుకుతూనో నైరాశ్యంతో నిండిన కన్నీటి పొరలతో లోకం కనిపించని చూపులతో కనిపిస్తు న్నారు. ఆ విపత్తు చెంపదెబ్బలకు నోటమాట పెగలక గుడ్లప్పగించి చూస్తున్నారు, పిరికిగా.

ఆ ఫైరింజన్లు రావడం మరొక్క అయిదు నిమిషాలు ఆలస్యం అయితే తన ఇల్లు కూడా తగలబడిపోయేదే అనుకున్నాడు రామ్మూర్తి. ఫైరింజన్లు వచ్చిన తరవాత సుమారు వంద ఇళ్ళు అంటుకుపోయాయి. భగవంతుడు రక్షించి వెంట్రుకవాసిలో తప్పి పోయింది. ఆ జ్వాలలు ఎగురుకుంటూ వస్తూంటే, ఫైర్ సర్వీస్‌వాళ్ళు నీటిధారలు చిమ్ముతూంటే ఓ పక్క గుండె పీల్చేస్తున్న భయం. ఇంకోపక్క చెరువులోని నీరంతా తన ఇంటిదగ్గరికి తోడేస్తున్న ధైర్యం కలిసి వణికిపోయి, నిట్టూర్చి భగవంతుడా రక్షించావు అను కున్నాడు. అలాగే అనుకున్నారు రక్షించబడినవాళ్ళంతా.

రామ్మూర్తి మనస్సు వికలంగా ఉంది. తనలాంటి అయిదారు వందల కుటుంబాలు ఒక్కగంటలో నిరాశ్రయాలయిపోయాయి. కోటి రాబందుల్లా వాలింది మంట ఇళ్ళమీద. ఎముకల గూళ్ళు మిగిల్చింది.

మండుటెండలో బిక్కుబిక్కుమని చూస్తూన్న చూపులతో బూడిద ఎత్తిపోస్తూన్న వాళ్ళను కంటూంటే తన ఇల్లు కాలిపోకుండా

ండడం అదృష్టమో, దురదృష్టమో తెలీకుండా ఉంది. పదుగురితో రకమైనా సుఖమే కాని దుఃఖపీడితుల మధ్య ఒంటరి స్వర్గం మాత్రం నరకంకంటే హీనంగా వుంది.

ఆ పెంకుటింట్లో ముగ్గురు పిల్లలు—ఇద్దరు మగాళ్ళు, ఒక డపిల్లా, పది, పదమూడు, పధ్నాలుగు ఏళ్ళవాళ్ళు-ఆ పైకప్పు కూలి లిపోయి చచ్చిపోయారు. మంట పెంకుటింటికి రాదని వెళ్ళి లోపల లబడ్డారు.అంతలోనే మంట చుట్టూ అంటుకుంది. కదలలేకపోయారు. వరూ వెళ్ళలేకపోయారు. ఆ పిల్లలు పొగతోనే చచ్చిపోయి ంటారు. తరవాత ఆ దూలాలు కాలిపోయి పైకప్పు కూలిపోయింది. ః ఉదయమే తీసుకువెళ్ళిపోయారు. ఆ విషాదకరమైన అగ్నిప్రమా ంలో జరిగిన ఒక సంఘటన చెపుతున్నాడు చేర్‌మేన్‌తో.

అక్కడా అక్కడా దుఃఖాన్ని దిగమింగుకోలేక ఏడుస్తున్న డుపులు వినిపిస్తున్నాయి. వంపులవల్ల సామాన్యంగా ఆ వీథి కని ంచదు సగం. కాని, ఇప్పుడు ఆ వీథి అంతమే కాదు, ఆ వీథి వెనక న్న వీథులన్నీ మొండిగోడలతో కనిపిస్తూనే ఉన్నాయి. మామూ ంగా అయితే రామ్మూర్తి ఇంటినుంచి మరో పాతిక ఇళ్ళవరకూ ప్పించి, ఊరు కనిపించేదికాదు. పైకప్పుల నీడలతో ఉన్నంత ంరకు పరిశుభ్రంగా, గుట్టుగాఉన్న ఇళ్ళన్నీ ఇప్పుడు—ఇళ్ళు వేలం సేటప్పుడు వస్తువులన్నీ బయట పడేస్తే ఎలా ఉంటాయో అలా న్నాయి. కాలిపోయిన నానారకాల చెట్లు ఆకాశంలోకి పొడుచుకుని క్కూలేని దీనవేదన మనస్సులో ఇముడ్చుకుని నిలబడి ఉన్నాయి.

"వర్షాలు పడితే ఇంక పనులు ఉంటాయని అంతా ధాన్యం ల్లు చేయించుకుని దాచుకున్నారు. అదుగో చూడండి. బియ్యం లిపోయి, ఆ వేడిలో ఆర్పిన నీటికి ఉడికిపోయి ఎలా తయా య్యాయో! ఎందుకూ పనికిరాకుండా ఎలా బొగ్గయిపోయాయో!" న్నాడు ప్రెసిడెంటు.

అవును. అన్నం మాడిపోయిన చేదు కంపు వస్తూంది.

అక్కడ వారితోపాటు నడుస్తున్న ఓ ఇన్‌షర్ట్ రాయడికి దేశం ంరి బాగుపడదేమో అనిపించింది. ఈ ఇళ్ళు ఎందు కిలా ఒకదాని

కొకటి అంటుకొని ఉండాలి? ఈ ఆస్తు లెందు కిలా అజాగ్రత్త
ఇళ్ళలో దాచుకోవాలి? వాడెవడో ఎందు కలాగ పాతికవేల నో
కాలిపోయాయని గుండెఆగి చచ్చి పోవాలి! బాంకులో దాచుకుం
ఎంత బాగుండును! ఆ డబ్బు ఎంత ఉపయోగపడేది! పంట తమ
కావలసినంత ఉంచుకుని మిగిలింది అమ్మేసుకుంటే ఎంత బాగు
డును! గంగిరెద్దుల్లా మెడల్లో బంగారం మోయడంకంటే ఆర
గ్యాన్ని రక్షించుకునే ఆహారం తిని లోకజ్ఞానం అభివృద్ధి చేసుకుం
దేశం ఎంత బాగుపడేది! అతడి ప్రశ్నలన్నీ అమాయికమైనవే అం
ఉండవచ్చు. అతడికి ఈ సమస్య పరిష్కార మార్గాలు తెలీకపోన
వచ్చు. కాని, దీనాతి దీనమైన ఆ మనుష్యుల అమాయికత, మూర్ఖత్వ
చూస్తూంటే ఆ బాధ ఈ ప్రశ్నల రూపంలో అతడిలో కల్లోలాని
రేపింది.

తీరికగా కబుర్లు చెప్పుకుంటూ తీరుగా తయారయి కూచోవ
సిన పువ్వుల్లాంటి పిల్లలు ఆకలికళ్ళతో తట్టల్లో బూడిద ఎత్తి, త
మీద మోసుకుంటూపోయి పెంటమీద పోస్తున్నారు. స్నానం చే
నట్టు లేదు. తిండి సయించినట్టు కూడా లేదు. ఆపద మనుషుల్ల
ఉన్న కాస్తంత ఆశనూ, ధైర్యాన్నీ తోడేసింది. రంగులు మా
పోయిన పాత బొమ్మల్లాగ ఉన్నారు.

"అక్కడ సాల ఉండేది, బాబూ! దాంట్లో రెండెడ్లు ఉండేవి
కాలిపోయాయి. నాలుగొందలు ఇస్తామన్నారు, మొన్ననంటే మొన్న
ఇవ్వలేదు. ఎడ్లంటే మా మంచి ఎడ్లు."

చేర్‌మేన్ పక్కకు వచ్చిన ఇంకో ఛోటానాయకుడు చెబ
తున్నాడు.

"ఆ ఇంట్లో ముప్ఫైఏళ్ళ ఆడుమనిషి కాలిపోయింది. పాపం
ఇద్దరు పిల్లలు! తండ్రి కూడా లేడు" అని చెప్పి కారణం వివరి
ఇంకా అర్థమవుతుందని, "ఇంట్లో డబ్బుండిపోయింది. తేవాలనుకు
వెళ్ళింది. పాపిష్టి డబ్బు కాల్చేసింది, నిండు జీవితాన్ని. అంతవరకు
అంత ప్రచండంగా లేని మంట ఆ పెద్దగాలికి చుట్టేసింది" అన్నాడు

ఎంత ఘోరం జరిగిపోయిందో అక్కడున్న అందరికీ అర్థ

ొతూంది. ఎవరో చెప్పినదానికంటే కళ్ళముందు కనపడుతున్న
ృశ్యాలే కన్నీటితో విషాద నేపథ్య ధ్వనులతో తమ కథలలోని
షాదాన్ని చెపుతున్నాయి. పొగచూరిన వాసనతో గుండెలు నిండి
తున్నాయి.

ఊరు కాలిపోవడమైతే నిన్ననేకాని పట్టణంలో ఉన్న అధికారు
ం వీలు చిక్కడం మాత్రం ఈ రోజే. చేర్‌మేన్ 'శంఖచక్రయుగ
న్ చేదోయి' సంధించకుండా వచ్చాడు.హిరోషిమా నాగసాకీలలా
పడుతూన్న కాలిపోయిన ఆ బూడిద రంగు వీధులను చూస్తూన్నారు
ృంతా.

రామ్మూర్తికి ఆ కుర్చీ కనిపిస్తూనే ఉంది. ఎక్కడా చేర్‌మేన్
డం లేదు. ఆ కుర్చీని దించడం లేదు. కుర్చీని మోసుకుంటూనే
తున్నాడు.

రెండేళ్ళక్రితం మాట. ఒక రోజున రెవెన్యూ ఇన్‌స్పెక్టర్
చ్చాడు రామ్మూర్తి ఇంటికి. కూర్చోటానికి ఏమీ కనిపించకపోవ
తో చాప వేసి, దానిమీద బొంత పరిచి కూర్చోమన్నాడు
మ్మూర్తి. కాని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పాంట్ మడతలు నలిగి
తాయని జడిసి అక్కడ కూచోలేదు. ఎదురుగ్గా ఉన్న అరుగుమీద
చ కనపడడంతో అక్కడికి వెళ్ళిపోయాడు. అక్కడే కూర్చు
డు. ఆ రోజున రామ్మూర్తికి కుర్చీలో ఉన్న గౌరవం సంగతి
సింది. ఊరుకు వచ్చేపోయే జనం ఉండనే ఉంటారు. గౌర
చాలి. అందుచేత ఇల్లు అన్న తరవాత ఓ కుర్చీ ఉండడం మరీ
ఖ్యమయిన అవసరం. ఇంటి గౌరవం కోసం ఉండాలి. బుల్లికి
నగలన్నీ ఎందుకు చేయిస్తున్నాడు? తన గొప్పతనాన్ని ప్రకటించి
రవాన్ని సంపాదించటానికే. అందుచేత ఆ రోజు తన ఇంట్లో
చ లేకపోవటంవల్ల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గారు ఎదురింటి ప్రకాశం
ుగుమీది చేతుల కుర్చీమీద కూర్చున్నారు. అక్కడికి రామ్మూర్తి
ళ్ళవలసి వచ్చింది. వెళ్లాక చేతులు నలుపుకుని నిలవవలిసి వచ్చింది.
ుగురూ తనను చూశారు. ఫోర్ పెర్సంట్ లోన్‌లో తన వాటాకు
ు వందలు అడిగారు. ఐదు వందల రూపాయలన్నా ఇవ్వాలట!లేక

వడ్డీకింద ఇరవై రూపాయలన్నా ఇవ్వాలట! ఆ పద్ధతేమిటో సరి
అర్థమే కాలేదు. గవర్నమెంట్ ఆర్డర్స్ అన్నారు. అందరి దగ్గి
వసూళ్లు చేశారు. రామ్మూర్తికి ఇవ్వక తప్పలేదు. ఆరోజు అలా
గింది. అందుచేత తన ఇంట్లో ఆ'రై' కూర్చుని ఉంటే, అంతా
ఇంటి అరుగుమీదికి వచ్చి నిలబడి ఉంటే....

తరవాత పక్షం దినాలకు ఈ కుర్చీ పట్టణంనుంచి తెచ్చా
చేతుల కుర్చీ. 'పెద్దలూ, ఉద్యోగస్థులూ ఎవరన్నా వస్తే బాగుండు
అని రామ్మూర్తి ఎదురు చూశాడు. అబ్బే! వచ్చారుకాని, రామ్మూ
దగ్గరికి రాలేదు. ఒక్కసారి కాబోలు, ఆ ఊళ్ళో గ్రామ నాయక
శిక్షణ శిబిరాన్ని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీస్‌వాళ్ళు పెట్టినప్పుడు
కుర్చీ తీసుకువెళ్ళారు. అడగగానే సంతోషంతో ఇచ్చాడు రామ్మూ
తీరా తీసుకువెళ్ళాక బెంగపెట్టుకుంది. ఈర్ష్యతోగాని, అసూయ
గాని విరిచెయ్యరుకదా అన్న అనుమానం పెరిగింది. భగవంతు
రక్షించి, ఇంటికి జాగ్రత్తగా మళ్ళీ వచ్చింది కుర్చీ!

ఎవరూ తగిన వ్యక్తులు రాకపోవటంతో ఇంట్లో రెం
ద్వారాల మధ్య ఉన్న కుర్చీలో రామ్మూర్తి క్షణంసేపు కూర్చోవ
అలవాటు చేసుకున్నాడు. ఆ కూర్చున్నప్పుడు రామ్మూర్తికి
గొప్పతనం పెరిగినట్టుండేది. ఇంట్లోని నౌకర్లమీద, భార్యమీద చి
అధికారం చలాయించేవాడు. కుర్చీకి ఆ గౌరవం ఉందిలే అ
కున్నాడు. ఆ కుర్చీనిబట్టే కలెక్టరుకు ఆ అధికారం; కుర్చీనిబ
ప్రెసిడెంట్‌కు ఆ అధికారం.

ఒక్కోసారి తనకు సరదాగా ఉన్నప్పుడు రామ్మూర్తి బుజ్జి
ఎత్తుకునిపోయి కుర్చీమీద కూర్చోబెట్టేవాడు. ఆమె మరీ సిగ్గు
పోయేది. తన కెందుకులే కుర్చీ అని లేచిపోయేది. "బు
ఆ కుర్చీమీద కూర్చోటానికికూడా యోగ్యత ఉండాలే!" అ
వాడు. భర్త తన కిచ్చిన ఆ అర్హతకు, యోగ్యతకు ఆమె
గర్వంగా ఉండేది. ఆ గర్వంకంటే ఇంకే అర్హత గొప్ప
అవుతుంది! అందుచేత ఆమె సిగ్గుతో నవ్వేసి, "కుర్చీలమీద కూర

డాలూ, ఉద్యోగాలు చేయడాలూ మొగాళ్ళకేగాని ఆడాళ్ళక్కాదు" అనేది.

ఆ రకంగా ఉండేది కుర్చీ. మరెవ్వరూ రానూలేదు రామ్మూర్తిఇంటికి; ఆ కుర్చీలో కూర్చోనూలేదు.

సంవత్సరం క్రితమే అతని తలిదండ్రులు పోయారు. అప్పులూ, బాధలూ ఏం మిగల్చలేదు-ఆస్తీ, వడ్డీ, ఆదాయమూ తప్పించి. వ్యవసాయం చేసుకోవటం, ఉన్న కాలాన్ని ఇంట్లో— రెండేళ్ళయినా—ఇంకా కొత్తగానే ఉన్న పెళ్ళాం దగ్గిర వాడు కోవడం రామ్మూర్తికి కాలక్షేపాలు. పేకాట ఆడడం కాని, వీథుల్లోకి పోయి అనవసరంగా అందరితో వాగి తగువులు తెచ్చుకోవడంకాని అలవాటులేదు. ఆ విషయంలో బుల్లికి ఎంత సంతోషమో! కన్నవారింటికి వెళ్ళినప్పుడల్లా అమ్మతో భర్తను గురించే చెప్పుకుంటుంది.

ఆ కుర్చీ అవసరం ఇవ్వాళ మళ్ళీ వచ్చింది.

ఎక్కడా చేర్‌మేన్ ఆగినట్టులేదు. అందుచేత ఎక్కడా దాన్ని దించలేదు. ఆ మోసే వాడి చేతులు నొప్పెట్టినట్టుకూడా లేదు. ఆ జనం మూకలోంచి కనిపిస్తూనే ఉంది. అన్ని వీథులూ కనిపిస్తూనే ఉన్నాయి. ఊళ్ళో సగం ఎక్కడా అడ్డం లేకుండా కనపడుతూంది. ఎటొచ్చీ ఆ దక్షిణపు వీథులు కొంచెం పల్లం. అందుచేత మొండి గోడలచాటునుంచి నల్లని తలల మధ్య తలపాగాల రంగులు కనిపిస్తున్నాయి. కుర్చీమాత్రం వెల్లకిలా పడ్డ జంతువులాగ కనిపిస్తూనే ఉంది.

రామ్మూర్తికి విసుగు హెచ్చిపోయింది. ఎంతకూ ఆ చేర్‌మేన్ కూర్చోవడంలేదు. పాపం, ఎంతసేపటినుంచో మోస్తున్నాడు ఆమనిషి. ఆ కూర్చోనిదానికి వెనకాలే మోయించడ మెందుకు? అక్కర్లేదోయ్ అనేస్తే చాలదూ?ఛీఛీ, అడిగిన వెంటనే తనుగొప్పుకు పోయి కుర్చీ ఇవ్వడం పక్కా తప్పు. వస్తువు ఇచ్చేటప్పుడు ఎంత మురిపించుకుని ఇస్తే అంత మంచిది. వస్తువుకు విలవ వుంటుంది. పుచ్చుకొనేవాడికి విలవ తెలుస్తుంది. ఇచ్చేవాడికి ఆనందం మిగులుతుంది. నాలుగు తేనెటీగలు కుట్టితేనే తేనె తిన్న రుచి. కాని

రామ్మూర్తి అలా చెయ్యలేదు. చేర్‌మేన్ వచ్చాడు కదా, అడిగాడు కదా అని వెంటనే ఇచ్చాడు. ఇప్పుడు నలుగురిలోనూ పరువు పోతున్నట్టుగా ఉంది.

సుమారు అరగంటవరకూ తిరిగిన తరవాత ఆ ఊరుకు తూర్పుగా చెరువుగట్టు పల్లంలోనుంచి ఉన్న వీధిగుండా అంతా రావి చెట్టు దగ్గిరికి వచ్చారు. ఆ కుర్చీ వాడు దించాడు కుర్చీ. బహుశా 'అమ్మయ్య' అని నిట్టూర్చి ఉంటాడు. అంతలోనే ప్రెసిడెంటూ, నాయుడూ, ప్రకాశమూ అంతా చేర్‌మేన్‌గారిని, ఇతర అనుచరులను విందుకు తీసుకు వెళ్ళిపోయారు. రాకరాక చేర్‌మేన్ వచ్చారాయె! ఆదరించకుండా పంపిస్తే బాగుండదు. పైగా తమకు ఆయనచేత చేయించుకోవలసిన పనులు ఉండనే ఉంటాయాయె! అంత అధికారిని గౌరవించడంకంటే ఇంకేం చేయగలరు ప్రతిగా? ఈసారి ఆ గుంపు లోని గ్రామస్థులంతా ఆ రావిచెట్టు కిందనే ఆగిపోయారు. ఇన్‌షర్టు రాయుళ్ళూ, గ్రామనాయకులూ, చేర్‌మేనూమాత్రం ఆ చిన్న విందుకు వెళ్ళారు.

"ఊరు కాలిపోయి తాగటానికి గంజికూడా లేకుండా ఊరు ఊరంతా చస్తూంటే వీళ్ళకు విందులూ, విహారాలూనా?" అను కున్నాడు రామ్మూర్తి. అధికారులు వచ్చి సాయం చేస్తారని కొండంత ఆశ పెట్టుకుని నిరీక్షిస్తున్నారు ప్రజలు. చేర్‌మేన్ అంతటివాడు ఎలెక్షన్‌లో ఎదుటివారిని ఓడించటానికి లక్ష రూపాయలకుపైగా ఖర్చు పెట్టాడని ప్రతీతి!—వచ్చాడంటే తప్పకుండా ఈ దీనుల బతుకులు బాగున్నాయన్నమాట! అదీగాక ఈ చేర్‌మేన్ మంచివాడు అన్న మాటకూడా విన్నారు. పదవికి వచ్చి సంవత్సరమే అయి నప్పటికీ పాలించే పద్ధతులు ఆమోదకరంగానే ఉన్నాయంటున్నారు. అందుకని, పాపం, ఆశతో—ఏం చెపుతాడో, ఏమిస్తాడో—ఆ విందు నుంచి అతడు యెప్పుడు వస్తాడా అని యెదురు చూస్తున్నారు.

అక్కడున్న కొందరికి ఒక అనుమానం కలిగింది. కొంప తీసి ఆ ఇచ్చేదేదో ఆ ప్రెసిడెంటుకు ఇచ్చేస్తాడేమో! అలా ఇచ్చేస్తే

ఎదురు పార్టీవాళ్ళకు తప్పకుండా అన్యాయం జరుగుతుంది. సరే, జరగబోయేది చూడాలి అని అనుమానాలు బయటికి చెప్పుకున్నారు కూడా!

రామ్మూర్తి చూశాడు.

రావిచెట్టు నీడలో కుర్చీ ఉంది. దాన్ని ఎవరూ పట్టించుకో లేదు. ఆహ్వానించారని విందుకు వెళితే పలకరించనన్నా పలకరించక పోతే ఎలా ఉంటుందో అలా ఉంది కథ.

ఓ అరగంట వ్యవధి తరవాత—

ఇంకా సూర్యుడు నిప్పులు కురుస్తూనే ఉండగా—

రావిచెట్టు నీడలోని కారు తప్పించుకుని ఆరు బస్తాలతో బరువుగా ఓ రెండెడ్ల బండి ఊళ్ళోకి వచ్చి సరిగ్గా రామ్మూర్తి ఇంటి ముందు ఆగింది.

రామ్మూర్తి బండివాడిని అడిగాడు, "ఏమిటవి?" అని.

"కంట్రాక్టరుబాబు బియ్యం పంపించాడు. ఆ బాబు సైకిల్ మీద వస్తానన్నాడు."

ప్రెసిడెంటు గొంతూ, ఎవరిదో నవ్వూ, మరొకరి తేన్పూ, ఇంకెవరిదో గొంతు సరిచేసుకునే దగ్గూ,నడకలో చెప్పుల చప్పుడూ, మరెవరిదో తుమ్మూ వినిపించాయి రామ్మూర్తికి.

"బండి ఎండలో ఉంచా వెందుకు? ఆ వేపచెట్టు కిందికి తీసు కెళ్ళు. బక్కాలకు (ఎడ్లకు) కూడా కసింత చల్లగా ఉంటాది" అన్నాడు రామ్మూర్తి.

వస్తున్న చేర్మెన్ గుంపు మధ్యనుంచి ఆ బండి వెళుతూండగా మళ్ళీ ఏమి టేమిటని ప్రశ్నలు వచ్చాయి. విషయం విని కొందరు సంతసించారు; మరికొందరు విస్మయం చెందారు.

రావిచెట్టు నీడన—

కారు ఒక పక్క

కుర్చీ ఓపక్క.

వీడ్కోలు. వెళ్ళిపోయే ముందు చెపుతున్న మాటలు, అభయంగా.

అంతలో ప్రెసిడెంటు తమ్ముడొకడు—ఏదో ఉద్యోగంకోసం ప్రయత్నిస్తున్నవాడు—సంతకం కావాలని వెళ్ళి నిలుచున్నాడు. సంతకం పెట్టటానికి సదుపాయంగా అప్లికేషన్ ఫారం కింద ఒత్తుకు ఏదీలేదు. అందుచేత పక్కనేఉన్న కుర్చీమీద కుడికాలుపెట్టి, తొడ మీద అప్లికేషన్ ఫారం ఉంచి, సంతకం కావలసినచోట్ల సంతకం చేసి, తను చేసిన ఉపకారానికి సంతోషించి ఆ కుర్రవాడు సంబర పడ్డం చూసి చేర్‌మెన్ కారు వెనక సీటులోకి వెళ్ళిపోయాడు.

మిగిలినవాళ్ళు కూడా ఎక్కిపోయారు.

ఇంజన్ స్టార్ట్ అయింది. హారన్ మోత. వెళ్ళిపోతూంది. ఆఁ, వెళ్ళిపోయింది.

"అయితే, ఏమిటీ? డబ్బు పంపిస్తాడా?" అడిగాడు ఒకడు.

"అవున్రా. ఇప్పుడు అంచనా వేయటాని కొచ్చినార్రా. చూసి నారు కదా, ఎళ్ళి చేయాలిసిన పనులన్నీ చేసి మరి పంపిస్తారు" అన్నాడు తెలిసినట్టు నటించి ఇంకో ఆయన.

"చేర్‌మేన్ ఏమివ్వడా?" అని ఇంకోడు.

"ఆడి సొంతసొమ్మా?"

"మరి కాకపోతే గవర్నమెంట్ సొమ్మివ్వటానికి ఈడెందుకు రావాలి? ఆ తాసిల్దారు చూసి ఎత్తే చాలదా ఏమిటి?" అని ఓ కోర్టు పక్షి....

"ఓరి నాయినా! ఎలక్సన్‌కయితే లక్షల్లక్షలు కర్చుపెడతారు కాని, దరమానికి దమ్మిడీ వొదల్లేర్రా. ఎందుకొచ్చిన ఆశ చెప్పండి. ఎవడి కర్మ ఆడిది. ఆడు ఇచ్చేస్తాడు. అంతటితో మన కడుపు నిండి పోతాదా? అంత దరమం లోకంలో ఉంటే ఇంకేం కావాలి?నెలకు నాలుగు వానలు పడకపోనా? ఇది కలియుగంరా, నాయనా, కలి యుగం! ఆ మాట మరిచిపోతున్నా రంతా. అది గేపకం పెట్టుకోండి. మన కర్మాన రాసిందే మనకు దక్కుదు. లేకపోతే ఈ అగ్గిదేవుడికి ఈ కోప మెందుకు రావాల? ఈ ఇళ్ళన్నీ దేనికి కాల్చేయాల? నోటి

దగ్గరున్నదే తన్నుకెల్లి పోయినాడు భగవంతుడు. ఇంక కొత్తగా ఇవ్వడ మెక్కడ?" అన్నాడు మరీ విసుగెత్తిపోయిన మరో పెద్ద మనిషి.

చేర్‌మేన్‌ను ఓ బూతుతిట్టు తిట్టి, "ఈళ్లొచ్చి మనల్ని తినేస్తున్నారు తప్పించి మనకు సాయం మాట ఒట్టిదేన్రా. మాటవరసకు చెపుతున్నాను. నాకు ఇరవైఆర్రూపాయలయింది ఈ టీపార్టీ కర్చు" అన్నాడు. ఆ డబ్బు ఖర్చయినందుకు బాధ పడినట్టున్నాడు.

ఆ అధికారులు ఉన్నంతసేపూ వాళ్ళకు గొడుగులుపట్టి వాళ్ళు వెళ్ళిపోయిన వెంటనే గ్రామస్థులకుగొడుగుపట్టే నేర్పు ప్రెసిడెంటుకు ఒక్కడికే చెల్లుతుంది. ప్రెసిడెంటు అంతటితో ఊరుకోలేదు. "ఆ ఇరవైయార్రూపాయలిస్తే పదిబళ్ళ కర్ర లొచ్చేవి. పదిళ్లు నిలబడేవి. కాని, ఇది గౌరవం. లేకపోతే...." అని ప్రజలపట్ల తనకున్న సానుభూతి చూపించుకున్నాడు. తన ఇల్లు కాలిపోలేదు కాబట్టి ఆ మాటలన్నా చెప్పే ధైర్యం అతడికి కలిగింది.

రామ్మూర్తికి ఆ మాటలు వినిపించనే లేదు. అతడి ఇంటికి ఇరవై పాతిక గజాల్లోనే ఉం దా రావిచెట్టు. అంతా అక్కడినుంచి కదిలిపోయారు. ఆ కుర్చీమాత్రం పరాజయం పొందిన శత్రువు కళేబరంలా అక్కడ నిర్లక్ష్యం చెయ్యబడి ఉండిపోయింది.

ఆ కుర్చీ తనదగ్గిర ఉన్న కాలంలో రామ్మూర్తి పొందిన సంతృప్తి, గర్వం, ఆనందం ఏమీ మిగలలేదు. వెలుతురులోని రంగులూ, ప్రకృతిలోని అందమూ చీకటిలో ఎలా మారిపోతాయో ఆ రకంగా రామ్మూర్తి చైతన్యం మాడిపోయింది. వీధిలో దెబ్బలు తినివచ్చే కొడుకును ఇంటిదగ్గిర మరి రెండు వేసి శిక్షించే తండ్రి మనస్తత్వం ఏర్పడింది. సమాజంలో తమ గౌరవం పోయిందనే విపరీతమైన ఆత్మాభిమానంవల్ల చచ్చినా బాగుండుననుకుంటారు ఆ ఆవేశంలో. ఆ రకంగా కనీసం ఆ కుర్చీ కాలిపోయేందుకన్నా తన ఇల్లు కాలిపోయి ఉంటే బావుండుననిపించింది. ఆ కుర్చీ తను

తెచ్చుకున్న సింహాసనంలా, తను సంపాదించుకున్న పదవిలా, తనకు లభించిన కీర్తిలా, తన ఆత్మలోని ఒక రుచిలా అతడికి కనిపించ లేదు. క్రూరమైన అధికారానికీ, అహంభావపూరితమైన అజ్ఞానానికీ, సంకుచిత స్వార్థంవల్ల పొందిన ఆనందానికీ. వ్యామోహానికీ ఒక గుర్తుగా కనిపించింది.

ఇంటికి తీసుకు రాకూడదనుకున్నాడు ఆ కుర్చీని. వస్తే విరగగొట్టి పొయ్యిలో పెట్టెయ్యాలనుకున్నాడు రామ్మూర్తి. ఆ భావంతో కర్కశత్వాన్ని మనసులో పెంచుకున్నాడు. ఇంక బయట నిలుచోలేకపోయాడు.

లోపలికి వచ్చిన భర్తను చూసి బుల్లి, "ఏమిటి అలా ఉన్నారు?" అంది. ఆమె భర్తముఖంమీద పేరుకున్న ఉక్రోషాన్నీ, పగనూ, క్షమించలేని ఆవేశాన్నీ చూసింది. నిర్మలంగా, అమాయికంగా, ముద్దుగా ఉండే అతడి తీరులోని మార్పు ఆమె పసికట్టింది.

అందుచేత ఆమె చిన్నగా జడుసుకుంది. దయ్యమూ, రాక్షసుడూ అనే భావాలు కలగడంతో ఒక్కొక్కశాతం జడుపూ, పిరికితనమూ చాలామందిలో పెరుగుతాయి. భర్తలోని మార్పుతో ఆమె చకితురాలయింది.

తన బాధ చెప్పుకోటానికి రామ్మూర్తికి భాషలేదు. పెదవులు పెగలడం లేదు.

ఆరోజు సాయంత్రం ఎవరో "నీది ఈ కుర్చీ" అని తెచ్చి అరుగుమీద పెట్టారు. బయట లోకం ఉందన్న సంగతి కూడా మరిచిపోయి అరుగుకేసి కొట్టాడు కుర్చీని. విరగలేదు. రెట్టింపు పౌరుషంతో, కోపంతో, ఆవేశంతో మళ్ళీ కొట్టాడు గచ్చునేలకేసి. విరగలేదు.తనను అవమానించినట్టుగా సిగ్గుపడ్డాడు. మూడోసారిగా మరింత బలంతో కొట్టాడు. ఓ ముక్క ఊడి కాలి ఎముకకు గట్టిగా తగిలింది. ప్రాణం పోయినంతపనయింది. లోపల వంటింట్లోంచి బుల్లి రెండోసారి శబ్దంవిని, ఇంట్లోనే అనుకుని పరుగు పరుగున వచ్చే

సరికి, భర్త ముఖంమీద హంతకుడి ఉద్రేకం కనపడేసరికి కుర్చీ విరిగి పడి ఉంది. కాని దాని నీడమాత్రం చెరిగిపోలేదు. మనస్సునించి ఆనీడ సాయంత్రపు నీడలా, తరవాతి చీకటిలా మరింత వ్యాపించి పోయింది.

ఆ ముక్కలన్నీ పొయ్యిలో పెట్టేశాడు.

ఖచ్చితంగా పశ్చాత్తాపం అనకూడదు కాని పశ్చాత్తాపం ఎక్కువగా ఉన్న బాధరేగింది. ఆ బాధను విపులీకరించుకోవాలంటే ఆరోజు జరిగిన, అతడి మనసుమీద ప్రభావం చూపిన సంఘటన లన్నిటినీ తవ్వుకుంటూ రావాలి.

తగిలిన గాయం క్రమంగా మానుతుంది. కాలం మందు పూస్తుంది.

కొన్నాళ్ళ తరవాత రామ్మూర్తి ఒక ప్రశ్న వేసుకున్నాడు— 'ఆరోజు తన ఆవేశానికీ, కుర్చీవిరగగొట్టి కాల్చేయటానికీ సంబంధం ఏమిటి?' అని. 'తనకు అధికారులమీద కోపమయితే, మధ్య కుర్చీ నెందుకు కాల్చేసుకు నష్టపోవాలి?' అని! అధికారుల మీద నోరెత్త లేక అల్పులమీద తమ శక్తి సామర్థ్యాలు ప్రకటించుకోవడం సృష్టిలో సాధారణం. పెద్ద వాళ్ళు చేసిన తప్పులకు చిన్నవాళ్ళు ఎందుకు దెబ్బలు తింటారో అప్పు డతడికి అర్థమయింది.

నాటక రంగంలోకి కొత్త పాత్ర ప్రవేశించినట్టున్న ఆ కుర్చీకి మనస్సు లేదు. మనిషి మనస్సుకు వివేచన జ్ఞానంగాని, ఓరిమిగాని, క్షమించే గుణంగానీ లేదు.

కుర్చీకి ప్రాణం లేదుగాక లేదు అనుకున్నాడు.

కుర్చీ ఏడుస్తున్నట్టుగా ఉంది.

———